వర్డ్ క్లాసిఫికేషన్ టెస్ట్

(పద వర్గీకరణ పరీక్ష)

గ్రూప్-1, 2, 4, సివిల్స్, ఇతర పోటీ పరీక్షల్లో పద వర్గీకరణ, సంఖ్యా వర్గీకరణలపై ప్రశ్నలు వస్తున్నాయి.

ఇందులో నాలుగు లేదా ఐదు పదాలు గాని, సంఖ్యలు గాని ఇస్తారు. అందులో ఒక పదం లేదా సంఖ్య మినహా మిగిలినవన్నీ ఒకే కుటుంబానికి చెంది ఉంటాయి. అంటే అవన్నీ ఏదో ఒక సారూప్య లక్షణాలను కలిగి ఉంటాయి. ఇందులో ఆ కుటుంబానికి చెందకుండా ప్రత్యేకంగా ఉన్న సంఖ్యను గానీ, పదాన్ని గానీ కనుక్కోవాలి.

ఒక పదం మినహా మిగిలినవన్నీ ఒకే కుటుంబానికి చెంది ఉంటాయి. కుటుంబం అనే పదాన్ని పరిశీలిస్తే ప్రపంచవ్యాప్తంగా ఎన్నో కుటుంబాలున్నాయి. ఉదాహరణకు భార్య, భర్త వారి పిల్లలు ఒక కుటుంబం. అదేవిధంగా భారతీ యులు, తెలుగువారు, మహిళలు, ఉపాధ్యాయులు, నిరుద్యోగులు, విద్యార్థులు... ఇలా ఎన్నో కుటుం బాలను చెప్పుకోవచ్చు.

ఉదాహరణలు

కింది వాటిలో వేరుగా ఉన్నదాన్ని గుర్తించండి.

1. ఎ) గులాబి బి) పద్మం
   సి) లిల్లీ డి) బంతి
   సమాధానం: (బి)
   పద్మం మినహా మిగతా మూడు భూమిపై పూసే పూలు.
   పద్మం మాత్రం నీటిలో పూసే పువ్వు.
2. ఎ) తుపాకి బి) ఫిరంగి
   సి) కత్తి డి) రైఫిల్
   సమాధానం: (సి) – కత్తి మినహా మిగతా మూడూ కాల్చే ఆయుధాలు
3. ఎ) లోక్‌సభ సభ్యులు
   బి) రాజ్యసభ సభ్యులు
   సి) ప్రధానమంత్రి డి) రాష్ట్రపతి
   సమాధానం: (డి)
   రాష్ట్రపతి మినహా మిగతా వారు పార్ల మెంట్‌లోని ఏదో ఒక సభలో సభ్యులు. రాష్ట్రపతి ఏ సభలోనూ సభ్యులు కారు.

4. ఎ) రోజు బి) గంట

సి) కాలం డి) నిమిషం

సమాధానం: (సి)

కాలం మినహా మిగతావన్నీ కాలానికి వివిధ ప్రమాణాలు.

5. ఎ) నర్మద బి) గోదావరి

సి) తపతి డి) పంబా

సమాధానం: (బి)

సాధారణంగా భారతదేశంలో నదులన్నీ తూర్పు వైపు ప్రవహిస్తాయి. కానీ కొన్ని నదులు మాత్రం పడమర వైపు ప్రవహిస్తాయి. పై వాటిలో గోదావరి తప్ప మిగతా నదులన్నీ పడమర వైపు ప్రవహిస్తాయి.

పడమర వైపు ప్రవహించే నదులు

నర్మద, తపతి, సబర్మతి, మహి, మాండవి, జువారి, శరావతి, నేత్రావతి, పెరియార్, పంబా మొదలైనవి.

6. ఎ) కృష్ణా బి) నల్గొండ

సి) మెదక్ డి) ప్రకాశం

సమాధానం: (బి)

నల్గొండ మినహా మిగతా జిల్లాల హెడ్‌క్వార్టర్లు అదే జిల్లాలో లేవు.

అదే పట్టణంలో హెడ్ క్వార్టర్ లేని జిల్లాలు

జిల్లాలు	**హెడ్ క్వార్టర్**
మెదక్	సంగారెడ్డి
రంగారెడ్డి	వికారాబాద్
తూర్పుగోదావరి	కాకినాడ
పశ్చిమగోదావరి	ఏలూరు
కృష్ణా	మచిలీపట్నం
ప్రకాశం	ఒంగోలు

7. ఎ) నీలం బి) ఆకుపచ్చ

సి) ఎరుపు డి) నలుపు

సమాధానం: (డి)

నలుపు మినహా మిగతా మూడు రంగులు నీలం, ఆకుపచ్చ, ఎరుపులను ప్రాథమిక రంగులు అంటారు.

8. ఎ) ఏప్రిల్ బి) జనవరి

సి) ఆగస్ట్ డి) అక్టోబర్

సమాధానం: (ఎ) – ఏప్రిల్‌లో మినహా మిగతా నెలల్లో 31 రోజులు ఉంటాయి.

31 రోజులుండే నెలలు

జనవరి, మార్చి, మే, జులై, ఆగస్ట్, అక్టోబర్, డిసెంబర్

30 రోజులుండే నెలలు

ఏప్రిల్, జూన్, సెప్టెంబర్, నవంబర్

గమనిక: ఫిబ్రవరి నెలలో సాధారణ సంవత్సరంలో 28 రోజులు, లీప్ సంవత్సరంలో 29 రోజులుంటాయి.

9. ఎ) చంద్రుడు బి) బుధుడు

సి) భూమి డి) శుక్రుడు

సమాధానం: (ఎ)

చంద్రుడు మినహా మిగతావన్నీ గ్రహాలు.

చంద్రుడు మాత్రం ఉపగ్రహం.

10. ఎ) ముంబై బి) కొచ్చిన్

సి) మైసూర్ డి) విశాఖపట్టణం

సమాధానం: (సి)

మైసూర్ మినహా మిగతావన్నీ ఓడ రేవులు.

11. ఎ) బీజ గణితం బి) త్రికోణమితి

సి) అంకగణితం డి) గణితశాస్త్రం

సమాధానం: (డి)

గణితశాస్త్రం మినహా మిగతావన్నీ గణితశాస్త్రంలోని వివిధ శాఖలు.

12. ఎ) హైదరాబాద్ బి) గోరక్‌పూర్

సి) గాంధీనగర్ డి) ఈటా నగర్

సమాధానం: (బి)

గోరక్‌పూర్ మినహా మిగిలినవన్నీ భారత దేశంలో గల వివిధ రాష్ట్రాల రాజధానులు.

13. ఎ) ఎక్స్‌రే బి) టెలిఫోన్

సి) రేడియో డి) దూరదర్శన్

సమాధానం: (ఎ)

ఎక్స్‌రే మినహా మిగిలినవన్నీ ఎలక్ట్రానిక్ మీడియాకు సంబంధించినవి.

14. ఎ) లక్నో బి) పాండిచ్చేరి

సి) లక్షద్వీప్ డి) చండీగఢ్

సమాధానం: (ఎ)

లక్నో మినహా మిగిలినవన్నీ కేంద్రపాలిత ప్రాంతాలు.

15. ఎ) పాఠకుడు బి) రచయిత

సి) ప్రింటర్ డి) పబ్లిషర్

సమాధానం: (ఎ) – పాఠకుడు మినహా మిగిలిన వారందరూ పుస్తకం తయారీలో వివిధ దశల్లో తమ సేవలు అందించేవారు.

16. ఎ) అమ్మ బి) నాన్న

సి) మిత్రుడు డి) సోదరుడు

సమాధానం: (సి)

మిత్రుడు మినహా మిగతా వారందరూ ఒకే కుటుంబానికి చెందినవారు.

17. ఎ) కింద బి) పక్కన

సి) పైన డి) ఎక్కడ

సమాధానం: (డి)

'ఎక్కడ' అనే పదం మినహా మిగిలిన పదాలన్నీ 'ఎక్కడ' అనే ప్రశ్నకు వివిధ సమాధానాలు.

18. ఎ) మంగోలియా బి) చైనా

సి) పాకిస్తాన్ డి) బంగ్లాదేశ్

సమాధానం: (ఎ)

మంగోలియా మినహా మిగిలిన దేశాలన్నీ భారతదేశానికి సరిహద్దు దేశాలు.

19. ఎ) పెన్ను బి) కాలిక్యులేటర్

సి) పెన్సిల్ డి) మార్కర్

సమాధానం: (బి)

కాలిక్యులేటర్ మినహా మిగిలినవన్నీ రాయడానికి ఉపయోగించే వస్తువులు.

20. ఎ) కిరోసిన్ బి) సన్‌ఫ్లవర్ నూనె

సి) డీజిల్ డి) పెట్రోల్

సమాధానం: (బి)

సన్‌ఫ్లవర్ నూనె మినహా మిగిలినవన్నీ ఇంధనాలు.

గత పరీక్షల్లో వచ్చిన ప్రశ్నలు

కింది వాటిలో ఏది సదృశ్య ఎన్నికకు భిన్నం?

1. ఎ) ఇండియన్ ఎక్స్‌ప్రెస్ (గ్రూప్-1 2007)

బి) ఇండియా టుడే

సి) టైమ్స్ ఆఫ్ ఇండియా

డి) ది హిందూ

సమాధానం : బి

ఇండియా టుడే మినహా మిగిలినవన్నీ ఆంగ్ల దినపత్రికలు.

2. ఎ) ఫ్లాట్ (గ్రూప్-1 1995)

బి) అపార్ట్‌మెంట్‌సి) గ్యారేజీ

డి) క్వార్టర్

సమాధానం : సి

3. ఎ) హితం (గ్రూప్-1 1995)

బి) సలహాసి) సూచన

డి) ఆదేశం

సమాధానం : డి

4. ఎ) వృత్తం (గ్రూప్-1 1990-91)

బి) చతురస్రంసి) దీర్ఘచతురస్రం

డి) త్రిభుజం

సమాధానం : ఎ

5. ఎ) యాదగిరి గుట్ట (గ్రూప్-2 2001)

బి) సింహాచలంసి) మంగళగిరి

డి) వేములవాడ

సమాధానం : డి

వేములవాడ మినహా మిగిలిన మూడు పట్టణాల్లో లక్ష్మీనర్సింహస్వామి కొలువై ఉన్నాడు. వేములవాడలో మాత్రం శ్రీ రాజరాజేశ్వరి కొలువై ఉంది.

6. ఎ) వంట బొగ్గు (జె.ఎల్స్ 2004)

బి) గ్రాఫైట్‌సి) బంగారం

డి) వజ్రం

సమాధానం : సి - బంగారం మినహా మిగిలినవన్నీ కార్బన్ రూపాంతరాలు.

7. ఎ) చంద్రగుప్తమౌర్యుడు (జె.ఎల్స్ 2001)

బి) బిందుసారుడుసి) అశోకుడు

డి) కనిష్కుడు

సమాధానం : డి

కనిష్కుడు మినహా మిగిలిన వారు మౌర్య సామ్రాజ్యంలో గొప్ప రాజులు. కనిష్కుడు మాత్రం

కుషాణుల్లో గొప్ప రాజు.

8. ఎ) రత్నావళి (జె.ఎల్స్ 2001)

బి) ప్రియదర్శికసి) కాదంబరి

డి) నాగానందం

సమాధానం : సి

కాదంబరి మినహా మిగిలినవి హర్షుని రచనలు. కాదంబరి రచయిత బాణుడు.